ong-5_ong-5.qxd 1/5/2026 11:34 PM Page 1



## ప్రపంచ తెలుగు మహాసభల్లో ఘనంగా వచన కవితా సదస్సు

**ఒంగోలు, ప్రభాతవార్త**




ప్రపంచ తెలుగు మహాసభల్లో మూడో రోజు సోమవారం ఉదయం గుంటూరు జిల్లాలోని సాయిబాబా టెంపుల్ ప్రాంగణంలో " వచన కవితా సాహిత్య సదస్సు" కళామిత్రమండలి సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఛందస్సుతో సంబంధం లేకుండా ప్రజల్లోకి సూటిగా, నిర్మొహమాటంగా చెప్పగలిగేదే అసలైన వచన కవిత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రసరాజు (తణుకు)ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేశారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ స్త్రీల గురించి పురుషులు అద్భుతంగా రాసిన కవిత్వం మీద మాట్లాడారు. ఇంకా ఈకార్యక్రమంలో అతిథులుగా ముద్దు వెంకట లక్ష్మీ బెంగళూరు, నడిపల్లి సుబ్బలక్ష్మీ, న్యూఢిల్లీ, వక్తలుగా సాధనాల వెంకట స్వామి నాయుడు, డా.రావి రంగారావు, సరికొండ నరసింహరాజు తదితరులు పాల్గొని కవిత్వాన్ని ఎలా రాయాలి, ఎలా చదవాలి, నవతరానికి ఎలాంటి సందేశం ఇవ్వాలో వివరించారు. డా.కందేపి రాణిప్రసాద్ విరచిత సైన్స్ కథలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. తర్వాత నిర్వాహకులు సదస్సులో పాల్గొన్న అతిథులు, వక్తల్ని ఘనంగా సత్కరించారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించిన డా.గజల్ శ్రీనివాసును, రెడ్డప్ప ధవేజీని అందరూ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

**కొత్తపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన గువ్వల గరటయ్య (28) తండ్రి చిన్న సుబ్బారావు ముదిరాజు కులానికి చెందిన వ్యక్తి పశువుల షెడ్ నందు కరెంటు వైర్ కు ఉరి వేసుకొని సోమవారం మృతి చెందడం జరిగింది. ఈ సమాచారాన్ని అందు కున్న ఎస్సై వి సుధాకర్ హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించడం జరిగింది. ఈ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ హాస్పిటల్కు తరలిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కేసు ను నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

## పేకాట రాయలపై ఉక్కుపాదం మోపిన కొత్తపట్నం ఎస్సై

**కొత్తపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలో సోమవారం ఎస్సై వేముల సుధాకర్ పేకాటరాయుళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో నలుగురు పేకాట రైలు దొరికినట్లు తెలిపారు వారి వద్ద న నుంచి 4510/ నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి దొరికిన నగదును కోర్టుకు అప్పజెప్తామని ఎస్సై వేముల సుధాకర్ తెలియజేశారు.

## ప్రపంచ తెలుగు మహాసభల్లో నెక్స్‌జెన్‌స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ

- శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటక ప్రదర్శనకి ప్రశంసలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



గుంటూరులోని గత మూడు రోజుల నుండి జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలు అందరిని అలరించాయి. చివరి రోజు సోమవారం ఒంగోలుకు చెందిన నెక్స్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చారు. శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు. పాత్రకు అనుగుణంగా విద్యార్థులు వేషదారణలతో అద్భుతంగా పాత్రల్లో వదిగిపోయారు. తెలుగు గొప్పతనాన్ని చాటిచెబుతూ మన తెలుగు సంస్కృతి, దేశ సంప్రదాయాలను మళ్లీ గుర్తుకు తెచ్చుకునేలా శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక నాటకాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. నిర్వహకులు డా. గజల్ శ్రీనివాస్ నెక్స్ జెన్ స్కూల్ డైరెక్టర్ డా. మురళీధరెడ్డి, అరవింద్, కె. శ్రీకాంత్ బాబు, శ్రీ విద్యలతో పాటు ప్రిన్సిపల్ డా. రమేషు ప్రత్యేకంగా అభినందించారు. అంతరించిపోతున్న తెలుగు సంస్కృతులు, తెలుగు భాషా ప్రావిణ్యాన్ని నేటి యువతకు అర్థం అయ్యేలా విద్యార్థులు ప్రదర్శించిన తీరు అందరిని ఆలోచింప చేసిందని సభా నిర్వహకులు ప్రశంసలతో ముంచెత్తారు.

## మహిళా సంఘాలకు ఆర్థిక స్వావలంబన కల్పించేలా అవగాహన సదస్సు

**జె.పంగులూరు, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని ఆదర్శ తీర్చిదిద్దాలని ఎంపీడీవో కె. స్వరూప రాణి అన్నారు. మండలంలోని 21 గ్రామపంచాయతీలలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమైన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్, స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాల అమలుపై అవగాహన కల్పించుటకు ప్రత్యేక గ్రామ సభలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే స్వరూప రాణి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, వికసిత్ భారత్ గ్యారంటీ కార్యక్రమం ద్వారా గ్రామీణులకు ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి మార్గాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మహిళా సంఘాలకు ఆర్థిక స్వావలంబన కల్పించే విధంగా ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు. అర్హులైన ప్రతి వ్యక్తి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందేలా గ్రామస్థులు చొరవ చూపాలన్నారం. ఉపాధి, పారిశుధ్యం, గ్రామాభివృద్ధి అంశాలపై చర్చించారు. బూదవాడ, కల్లంవారిపాలెం, చిన్నమల్లవరం గ్రామ సభలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి మరియు కొండమంజులూరు గ్రామ సభలో డివై.ఎం.పి.డి.ఓ. కె.సుమంత్ ఈ గ్రామ సభలకు నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాజముద్రతో పాస్‌పుస్తకాలు పంపిణీచేసిన తాసిల్దార్

**జె.పంగులూరు జనవరి 5 ప్రభాతవార్త**



మండలంలోని కోటపాడు గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు తాసిల్దార్ పీ. సింగారావు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పి.సింగారా మాట్లాడుతూ రీ సర్వే నిర్వహించారని, ప్రభుత్వ రాజముద్రతో 1090 పట్టాదారు పాస్ పుస్తకాలులకు గాను 82 పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు సహకార సంఘం అధ్యక్షులు రావుల సింగరకొండ ఆ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ పోటీలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఈ ఏడాది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు, సెంట్రల్ స్కీం పథకంలో ట్రైబల్ క్రీడాకారులలో నైపుణ్యంను వెలికి తీసేందుకు మొదటిసారిగా ఖేలో ఇండియా ట్రైబల్ క్రీడలు- 2026 పేరున ఓపెన్ ఏజ్ కేటగిరిలో జాతీయ స్థాయి ట్రైబల్ స్పోర్ట్స్ పోటీలు నిర్వహించుటకు జారీ చేసిన ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, విజయవాడ వారు జిల్లా క్రీడాప్రాదికార సంస్థ,కాకినాడ జిల్లా, కాకినాడ నందు రాష్ట్ర స్థాయి ఎంపికలు ఈనెల 8వ తేదీ నాడు ఓపెన్ ఏజ్ కేటగిరిలో పురుషులకు, మహిళలకు అథ్లెటిక్స్, అర్చరీ, స్విమ్మింగ్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, హాకీ అండ్ ఫుట్ బాల్ పోటీలలో ఎంపికలు నిర్వహించు నిమిత్తం ఆదేశాలు ఇచ్చియున్నారు. ట్రైబల్ పురుషులు అండ్ మహిళల క్రీడాకారులకు ఓపెన్ ఏజ్ కేటగిరిలో ఈక్రీడా ఎంపికలు నిర్వహించ బడతాయి. కావున ప్రకాశం జిల్లాలో పై తెలిపిన క్రీడ ఎంపికలలో పాల్గొనుటకు ఆసక్తి గల ఓపెన్ ఏజ్ కేటగిరి ట్రైబల్ పురుషులు, మహిళల క్రీడాకారులు ఆయా క్రీడల ఎక్విప్‌మెంట్‌తో సహా జిల్లా క్రీడా ప్రాదికార సంస్థ, కాకినాడ జిల్లా,కాకినాడ క్రీడా ప్రాంగణంలో ఈనెల 8న ఉదయం 9గంటలకు రిపోర్ట్ చేయాలని, ఈ ఎంపికలలో ఎంపిక కాబడిన క్రీడాకారులు మొదటి ఖేలో ఇండియా ట్రైబల్ క్రీడల-2026 కు పంపబడతారు. ఈ ఎంపికలకు హాజరు కాబడువారికి ఎటువంటి ఏఅండ డీఏలు ఇవ్వబడవు. రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారి చేయబడిన ఎస్టీ సర్టిఫికేట్, రాష్ట్ర ప్రభుత్వం వారిచే జారి చేయబడిన నివాస దృవీకరణ పత్రం, రెండు పాస్ పోర్టు సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు నకలు సమర్పించాలన్నారు. వివరాలకు 9121106840 సంప్రదించాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి.రాజరాజేశ్వరి తెలియజేశారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## అద్దంకికి 100 బెడ్ల ఆసుపత్రి తెస్తే

- మంత్రి ఆఫీసు ముందు సెల్యూట్ చేస్తా
- అద్దంకి వైసిపి ఇన్‌చార్జి అశోక్ కుమార్ వెల్లడి

**అద్దంకి, జనవరి 5, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం 18నెలల కాలంలో అభివృద్ధిపై ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారని అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు విషయంలో కూటమి ప్రభుత్వం మాట్లాడుతున్న వాదనలో ఆ ఎయిర్‌పోర్టు విషయంలో ఎవరు ఏమి చేశారో ప్రజలందరికీ తెలుసు అని ఆయన అన్నారు. అయితే అద్దంకి నియోజకవర్గానికి రాబోయే 3ఏళ్ళలలో 100 పడకల ఆసుపత్రిని మంత్రి మంజూరు చేయిస్తే మంత్రి కార్యాలయం ఎదుట తాను నిలబడి సెల్యూట్ చేస్తానని డాక్టర్ చింతలపూడి పేర్కొన్నారు.

## కందుకూరు పట్టణ అభివృద్ధికి కృషిచేస్తా: మంత్రి నారాయణ

- కందుకూరులో పర్యటించిన మంత్రి నారాయణ
- త్వరలో రూ.30 కోట్లు విడుదలకు హామీ
- 2027లో మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడి

**కందుకూరు, జనవరి 5, ప్రభాతవార్త**

కందుకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషిచేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సోమవారం ఆయన తన అధికార పర్యటనలో భాగంగా కందుకూరు పట్టణాన్ని ఆకస్మికంగా సందర్శంచారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మంత్రి నారాయణను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘనంగా స్వాగతించారు. శాలువాతో సత్కరించారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, దామా మల్లేశ్వరరావు తదితరులు సైతం శాలువాలతో మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎమ్మెల్యేతో కలిసి ఎంఐజీ లేఅవుట్, స్విమ్మింగ్ ఫూల్, టిడ్కో కాలనీని పరిశీలించారు. కాలనీవాసుల యోగక్షేమాలను అడిగారు. అంతకుముందు పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద జరుగుతున్న డివైడర్ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా గతంలో ముఖ్యమంత్రి



కందుకూరుకి రూ.50 కోట్లు మంజూరు చేశారన్నారు. అందులో ఇప్పటికే రూ.20 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. మిగిలిన రూ.30 కోట్లు త్వరలో విడుదల చేస్తామన్నారు.

### 2027లో మున్సిపల్ ఎన్నికలు:

కందుకూరు మునిసిపాలిటీకి 2027లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. డిసెంబర్ 26 వరకు దేశవ్యాప్తంగా జనగణన జరగబోతోందన్నారు. ఈ నేపద్యంలో కందుకూరు మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం అవుతుందన్నారు. వచ్చే ఏడాది తప్పకుండా ఎన్నికలు జరగనున్నట్లు భరోసా ఇచ్చారు. కందుకూరులో జరుగుతున్న అభివృద్ధిపనులపై ఆయన సంతృప్తివ్యక్తం చేశారు. ఇందుకు కృషిచేస్తున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావును ఆయన అభినందించారు.

### టిడ్కోకాలనీ ప్రత్యేక చొరవ:మంత్రి

కందుకూరులోని టిడ్కో కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చొరవతీసుకోనున్నట్లు తెలిపారు. కాలనీకి రోడ్డు విస్తరణకు టెండరు ప్రక్రియ పూర్తియిందన్నారు. కాలనీలో దేవాలయ నిర్మాణానికి టీటీడీ నుంచి రూ.25 లక్షలు నిధులు రాబట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు తగిన ప్రతిపాదన పంపాలని ఎమ్మెల్యే ఇంటూరికి సూచించారు. అదేవిధంగా తాగునీటి కోసం మరికొన్ని కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

### మంత్రి కృషి ప్రశంసనీయం-ఎమ్మెల్యే

కందుకూరు అభివృద్ధికి మంత్రి నారాయణ కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా రూ.50కోట్లుతో అభివృద్ధి పనులు జరగుతున్నట్లు తెలిపారు. ఎంఐజీ లేఅవుట్ భూమిని నిషేధిత భూములు జాబితా నుంచి తొలగించడం, సదరు లేఅవుట్‌ల ఆదాయాన్ని మునిసిపాలిటీకే కేటాయిస్తామనడం మంత్రి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

## గ్రామాల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎమ్మెల్యే దామచర్ల

**కొత్తపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**




కొత్తపట్నం మండల కేంద్రంలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయితీ 2026, గ్రామసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దామచర్ల జనార్ధన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియజేశారు. కొత్తపట్నం మండలాన్ని పరిశుభ్రంగా చూడడమే ధ్యేయం మనీ తెలియజేశారు. కొత్తపట్నంలో అన్న ట్యాంకు చెరువు లో జంగిల్ క్లియరెన్స్ చేశామని, డిడి కాలనీ, డీటీ కాలనీ, సాకిరేవు కాలనీలలో స్మశానాల ప్రహరీ గోడ, కంచను ఏర్పాటు వేయడం జరిగిందని తెలియజేశారు. బోర్వెల్స్ ద్వారా మంచినీరు కొరత లేకుండా చేశామని స్మశానానికి గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేశామని బైనీయుడు దరువు ఆరామ క్షేత్రం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్తులు అభివృద్ధిని తెలియజేశారు. 57 లక్షలతో వాటర్ సమస్య కొత్తపట్నానికి పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తామని, కరెంటు రెవిన్యూ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఈ సమస్యను పరిష్కారం చేస్తామని తెలియజేశారు ప్రతి గ్రామానికి లక్ష నుండి రెండు లక్షల రూపాయలు స్వచ్ఛకు ఏర్పాటు చేస్తామని దాని ద్వారా గ్రామాల్లో బ్లీచింగ్ లైటింగ్ చెత్త సమస్య లేకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీకృష్ణ ఏపీడి సుబ్బారావు సర్పంచ్ మాకాను శ్రావణి ఏపిఎం ప్రసాద్ ఏపీఓ నాగరాజు ,టిడిపి నాయకులు డి. శ్రీను, బలగానీ వెంకటేశ్వర్లు, గేనంసుబ్బారావు, రామచంద్ర గౌడ్, పిన్ని దేవప్రసాద్, సింగిరి శీను, శివ,మూగా పోలాజు పాల్గొన్నారు.

## అర్జీలను సత్వరం పరిష్కరించేలా ప్రత్యేకదృష్టి సారించాలి

- ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ చిన ఓబులేసు

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించేలా ప్రత్యేకదృష్టి సారించాలని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ చిన ఓబులేసు, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమ వారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఇన్ చార్జి జాయింట్ కలెక్టర్ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కుమార్, కళావతి, విజయజ్యోతి, మాధురిలతో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో అర్జీదారులు వస్తారని, వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల జిల్లా అధికారి ఖచ్చితంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజ సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మంలో 329 వినతులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కొరకై గ్రామసభలు

**ఉలవపాడు,జనవరి 5,ప్రభాతవార్త**



ప్రతి సంవత్సరం నిర్వహించే సాధారణ గ్రామసభలు ఈనెల రెండో తారీఖున జరగవలసి ఉండగా అధికారుల ఉత్తర్వుల మేరకు జనవరి 5న అన్ని పంచాయతీలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఉలవపాడు లోని ప్రధాన సచివాలయం నందు నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీవో పాల్గొని గ్రామ అభివృద్ధికి సంబంధించి ప్రజలు ఇచ్చిన సూచనలు సలహాలను పరిగణలో తీసుకొని గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. అలాగే మండలంలోని 12 పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి సంబంధించిన పలు నిర్ణయాలను తీసుకొని వాటిని అమలు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## సీనియర్ నాయకులు బ్రహ్మానందంకు పలువురు నేతలు నివాళి

**ఒంగోలు, ప్రభాతవార్త**

బ్రహ్మంగారి మఠ ధర్మకర్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ పేలప్రోలు బ్రహ్మానందం పెద్దకర్మ ఒంగోలు గుంటూరు రోడ్డులోని పద్మావతి ఫంక్షన్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, మాజీ పార్లమెంటు సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్, మాజీ శాసనసభ్యులు చెంచు గరటయ్య, పీడీసీసీ బ్యాంకు జిల్లా చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, దామచర్ల పూర్ణ చంద్రరావు మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట రావు, మాజీ మున్సిపల్ చైర్మన్లు మంత్రి శ్రీనివాసరావు యక్కల తులసి రావు, టీడీపీ పార్టీ జిల్లా కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొని బ్రహ్మానందం పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేశారిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని బ్రహ్మంగారి మఠం ధర్మకర్తగా కర్నూలు రోడ్డులో వ్యాపారస్తుల సమస్యల మీద పని చేశారని, కౌన్సిలర్ ప్రజలకు అందుబాటులో ఉండి స్థానిక సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రజా ప్రతినిధులతో మాట్లాడి పరిష్కరించే వారు అని బ్రహ్మానందం లేని లోటు తీర్చలేని అని వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మా సానుభూతి తెలియజేస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలుప్రోలే రామకృష్ణ పరమ హంస, మారెళ్ళ వివేకానంద, కాశయ్య స్వామి, కొమ్మి కృష్ణయ్య, పోలినేని వెంకట సుబ్బయ్య, మారెళ్ళ సుబ్బారావుతో పాటు బ్రహ్మ నందం కుమార్తెలు పోలినేని కవిత, నీరుకొండి ఉమ తదితర కుటుంబ సభ్యులు పాల్గొని బ్రహ్మానందంకి నివాళులర్పించారు.







## అద్దంకి నియోజకవర్గంలో వైద్య భవనాలకు 10.94కోట్లు విడుదల

- నూతన భవనాలకు 7.92, అసంపూర్తి భవనాలకు 3.02కోట్లు విడదల
- మంత్రి గొట్టిపాటి వెల్లడి

**అద్దంకి, జనవరి 5, ప్రభాతవార్త**



రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో వైద్య సేవలను బలో పేతం చేసేందుకు భారీగా నిధులు మంజూరయ్యాయి. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో, మొత్తం రూ. 10.94 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్లు వెల్లడించారు. నూతన భవనాల నిర్మాణానికి రూ. 7.92 కోట్లు, నిలిచిపోయిన పాత భవనాల పూర్తికి రూ. 3.02 కోట్లు, మొత్తం రూ. 10.94 కోట్లు, మంజూరు అయినట్లు తెలిపారు. 22 నూతన భవనాల నిర్మాణానికి మంజూరైన నిధులు వివరాలు ఒక్కొక్కటి రూ. 36 లక్షల అంచనాలతో అద్దంకి మండలంలో ధేనువుకొండ రు.36 లక్షలు, చక్రాయపాలెం 36 లక్షలు, శంకరవరప్పాడు 36 లక్షలు, తిమ్మాయపాలెం 36 లక్షలు, ధర్మవరం 36 లక్షలు, బల్లికురవ మండలం ఎన్.బి.పాడు 36 లక్షలు, వైదన36 లక్షలు, కొణిదెన 36 లక్షలు, చెన్నుపల్లి 36 లక్షలు, కొప్పెరపాలెం 36 లక్షలు, మల్లాయపాలెం 36 లక్షలు, అంబడిపూడి 36 లక్షలు, వల్లాపల్లి 36 లక్షలు, కొప్పెరపాడు 36 లక్షలు, ఎస్.ఎల్.గుడిపాడు 36 లక్షలు, ఉప్పుమాగులూరు2కి 36 లక్షలు, జె.పంగులూరు మండలంలో రేణింగవరం 36 లక్షలు, కొరిశపాడు మండలంలో కొరిశపాడు1కి 36 లక్షలు, రావినూతల2కి 36 లక్షలు, సంతమాగులూరు మండలంలో సంతమాగులూరు2కి 36 లక్షలు, ఏల్చూరు1కి 36 లక్షలు, కొప్పురం 36 లక్షలు, విడదల అయ్యాయి. అదే విధంగా నిలిచిపోయిన పాత భవనాల నిర్మాణానికి అద్దంకి మండలం ఉప్పలపాడు 11 లక్షలు, బల్లికురవ మండలం కొత్తూరు 15 లక్షలు, ముక్తేశ్వరం13 లక్షలు, ఉప్పుమాగులూరు1కి 13 లక్షలు, బల్లికురవ 34 లక్షలు, జె.పంగులూరు మండలం బుడవాడ14 లక్షలు, కల్లంవారిపాలెం 18లక్షలు, కొరిశపాడు మండలం బొడ్డువానిపాలెం 21 లక్షలు, దైవాలరావూరు 19 లక్షలు, రావినూతల1కి 32 లక్షలు, సంతమాగులూరు మండలం అడవిపాలెం 14 లక్షలు, కొమ్మాల పాడు 22 లక్షలు, మక్కెనవారిపాలెం 22 లక్షలు, మక్కెనవారి పాలెం2కి22 లక్షలు, మామిళ్ళపల్లి 14 లక్షలు, మిన్నేకల్లు 18 లక్షలు మంజూరు అయినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

## టీ తక్కలపాడు స్మశాన స్థలం పరిశీలన

**జె.పంగులూరు జనవరి 5 ప్రభాతవార్త**



విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు టి. తెక్కిళ్లపాడు గ్రామంలో సోమవారం తాసిల్దార్ పి. సింగారావు స్మశాన వాటికను తనిఖీ నిర్వహించారు. మండలంలోని టీ. తక్కిళ్ళపాడు గ్రామానికి చెందిన ముస్లిం కమ్యూనిటీ వాసులకు 113/1 సర్వేనెంబర్ గల స్థలాన్ని, అదే గ్రామానికి చెందిన ఎస్సీ కమ్యూనిటీ వాసులకు 69 సర్వే నంబర్ స్థలాన్ని స్మశాన వాటికను పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పి. పిచ్చి రెడ్డి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# సీఐటీయు క్యాలెండర్ ఆవిష్కరణ

**- దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ దారం సుబ్బారావు - నాగవేణి**



**దర్శి, జనవరి 5, ప్రభాతవార్త**
సీఐటీయు దర్శి నియోజకవర్గ 2026 సంవత్సర క్యాలెండర్‌ను దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి - లలిత్‌సాగర్, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐటీయు ఉద్యోగ, కార్మిక, ఉపాధ్యాయ సమస్యలపై నిత్యం పోరాడుతుందని కార్మికుల పక్షాన నికరంగా పోరాడుతున్న సీఐటయు ఉద్యమం 2026 నూతన సంవత్సరంలో అభివీద్ధి కావాలని దర్శి నియోజకవర్గ కార్మిక సోదరులందరికి శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణలో దర్శి మండల అధ్యక్షులు పుల్లలచెరువు చిన్నా,మారెళ్ళ వెంకటేశ్వర్లు, కామిరెడ్డి వెలుగొండారెడ్డి, మోడి ఆంజనేయులు, శివ కోటేశ్వరరావు, సీఐటీయు నాయకులు తాండవ రంగారావు, ఉప్పు నారాయణ, గోగు వెంకయ్య, షేక్ కాలే భాషా, నాగరాజు పాల్గొన్నారు.

## రబీ పంటలో మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన



**దర్శి, జనవరి 5, ప్రభాతవార్త**
పీఎంఆర్‌కేవీవై రబీ 2025-26 కింద రబీ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు, జీవన ఎరువుల ప్రయోజనాలపై బొట్లపాలెం రైతు సేవ కేంద్రం పరిధిలో 30 మంది రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వారి ఆధ్వర్యంలో పీఎం ఆర్‌కేవీవై డీపీఆర్ 2025-26 పథకంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి మండల వ్యవసాయాధికారి కే.రాధ ఈ శిక్షణ నిర్వహించారు. ఏ.శైలజ రాణి, డాక్టర్ టి.వెంకటేశ్వరరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో బొట్లపాలెం వీఏఏ శంకర్, రైతులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**దర్శి, జనవరి 5, ప్రభాతవార్త**
దర్శికి చెందిన నాగబోతు రామాంజనేయులు శైలజ పుత్రుడు సాత్విక్ చౌదరి పుట్టిన రోజు వేడుకలను స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజముద్ర రైతులకు శ్రీరామరక్ష

**- రైతును రాజు చేయాలన్నదే మన కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



**దర్శి, జనవరి 5, ప్రభాతవార్త**
దర్శి మండలం పోతవరం గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజముద్రతో ముద్రించబడ్డ పట్టాదారు పాస్ పుస్తకాలను దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ,దర్శి మండల తహసీల్దార్ ఎం.శ్రవణ్ కుమార్, ఎంపీడీఓ పి.కల్పన, వ్యవసాయశాఖ ఏవో అనురాధ,దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావుతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ ఇలా మన ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా రైతుల సంక్షేమం కోసం రైతుల అభివృద్ధి కోసం సకాలంలో సాగునీటి అందించడం పంట రుణాలు మంజూరు చేయడం ఎరువులు సరఫరా చేయడం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం ఇలా రైతులకు భద్రతగా మన ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, అదే స్ఫూర్తితో దర్శి నియోజకవర్గంలో కూడా భూ సమస్యల వివాదాలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, పోతవరం గ్రామ పార్టీ అధ్యక్షులు గోపుశెట్టి నారాయణ, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు చిన్నా, ఒంగోలు టీడీపీ కమిటీ సభ్యులు సుభాని, తిరుమల శ్రీను, పూసల చిన్నయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగులుప్పలపాడు గ్రామానికి నీరున్నా.. కన్నీళ్లే

**- అక్కరకు అని తాగునీటి పథకాలు**

**- కొరవడిన ఇంజనీరింగ్ అధికారుల ప్రణాళికలు**

**నాగులుప్పలపాడు, జనవరి 5, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న నాగులుప్పలపాడు మండల కేంద్రంగా గ్రామానికి తాగునీటి వసతులు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ ఏర్పడినప్పటికి నేటి వరకు గ్రామంలో సుమారు 6వేలమంది జనాభాకు తాగునీటి పైపులైనన లేకపోవడం ఇంటింటికి నీటి కుళాయిలు అందిస్తున్నామని ప్రభుత్వాలు పదేపదే చెప్తున్నా ఆ దాఖలాలు ఈ గ్రామంలో కనపించడం లేదు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి గుండ్లకమ్మ పరివాహక నుండి నిర్మించిన ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా ఉంది. అలాగే గతంలో గుండ్లకమ్మ నుండి చదలవాడ పంచాయతీ పరిధిలోని మర్రికుంట వద్ద నీటి నిల్వ చేసి అక్కడ పంపింగ్ చేసి గ్రామంలో తాగునీరు అందించాలని లక్షలాది రూపాయలు బురదపాలు చేశారు. విద్యుత్ పరికరాలతో పాటు ట్రాన్స్‌పార్మర్లు చోరీకి గురయ్యాయి. అలాగే గుండ్లకమ్మలోని విద్యుత్ మోటార్లు పైపు లైన్లు చోరీకి గురై అప్పటి అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకునేనాథుడే లేకపోవడంతో అప్పటి నుండి గ్రామంలో తాగునీటి ఎద్దడి అంతా ఇంతా కాదు.. వేసవి వస్తుందంటే తాగునీటి కోసం కల్తీ మినరల్ వాటర్ నీటి కోసం ట్యాంకర్ వైపు ప్రదక్షిణ చేయాల్సి వస్తుంది. మండలంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లు అనధికారికంగా వెలువడ్డాయి. ఈ వాటర్‌ను తాగి ప్రజలు క్యాన్సర్ వ్యాధుల భారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీసీ, ఓసీ కాలనీ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఎస్సీ కాలనీలో పైపులు ఏర్పాటు చేసి ఇంటింటికి అందించాలని అధికారులను ప్రాధేయపడుతున్నారు.

### గొంతు తడిచేది ఎలా..?

నాగులుప్పలపాడు గ్రామంలో తాగునీటి వసతులు లేకపోవడంతో ఉన్న కొద్దిపాటి బోరు బావులు చెడిపోయి దీనస్థితిలో చేరాయి. గ్రామంలో 10 బోర్లకు పైగా చెడిపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి కోసం వేసవి రాకముందే నీటి ఎద్దడి ఎదుర్కోవడంతో తీవ్రతను గుర్తించి గొంతు తడిపేందుకు కనీసం బోరు బావులును మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు అధికారులను విన్నవించుకుంటున్నారు.

# హాస్టల్ నిర్మాణం కోసం భూమి పూజ



**యర్రగొండపాలెం, జనవరి 5, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్డు నందు గల గురుకుల పాఠశాల వద్ద రూ.4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించే గురుకుల జూనియర్ కాలేజీ, హాస్టల్ నిర్మాణం కోసం యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు ఎరిక్షన్‌బాబు కాలేజీ ప్రిన్సిపాల్ భూడిది పెద్దిరాజు తో కలిసి భూమి పూజ చేశారు.పూజారి స్వామి వెంకయ్య శాస్త్రుల మంత్రోచ్ఛరణల మధ్య కార్యక్రమం జరిగింది. అనంతరం టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది, మండల అభివృద్ధి అధికారి బండారు శ్రీనివాసులు,ఏఎంసీ చైర్మన్ చేకూరిసుబ్బారావు, యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా ఆర్‌వి



**కందుకూరు జనవరి 5 ప్రభాతవార్త**
కందుకూరు నియోజకవర్గం బ్రాహ్మణ సేవాసమితి అధ్యక్షులుగారావులకొల్లు వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఈయనకు సోమవారం కందుకూరు పట్టణ ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించారు. పలువురు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ సమర్ధుడైన వ్యక్తి నియోజకవర్గ అధ్యక్షులుకావటం సంతోషంగా ఉందన్నారు.బ్రాహ్మణ సంఘానికి మరిన్ని సేవలందించి అందరి మన్ననలు పొందాలని కోరారు. తనకి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఆర్.వి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కోటా కిషోర్ బాబు, కోట నరసింహం, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, ఇస్కాల మధు, రవ్వా శ్రీనివాసులు,తాతా లక్ష్మీనారాయణ, గుర్రం అల్లూరయ్య, చిన్న అల్లూరయ్య,మురారి శెట్టి వెంకటేష్, వేమూరి సుధాకర్, ఒరుగంటి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆదరించండి

**- ఎంపీడీవో కుసుమకుమారి**



**బల్లికురవ, జనవరి 5, ప్రభాతవార్త**
జీవ వైవిద్యాన్ని పెంచే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను, ఆకు కూరలను వినియోగించడం ద్వారా వినియోగదారులు ఆరోగ్య కరమైన ఆహారాన్ని పొందగలుగుతారని ఎంపీడీవో కుసుమకుమారి అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయల విక్రయశాలలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వినియోగదారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రకృతి నియమాలకు అనుగుణంగా సాగు చేసిన ఈ పంటల వల్ల ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సార్ధకమవుతుందన్నారు. నేటి రసాయనిక ఎరువుల వ్యవసాయ ఉత్పత్తుల పంటల సాగు నడుమ కారు చీకటిని చీల్చే కాంతి వెలుగులా ప్రకృతి వ్యవసాయం రోజు రోజుకు వినియోగదారుల అభిమానాన్ని సొంతం చేసుకుంటుందన్నారు. దశాబ్దాల తరబడి వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వాడకం మితిమీరి పోయిందన్నారు. వ్యవసాయ రంగంలోని లోపభూయిష్ట విధానాలకు ప్రకృతి వ్యవసాయం సరైన సమాధానం చెప్తుందన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాన్ని అనుసరిస్తూ రైతులంతా ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఆమె అభిలాషించారు. మెరుగైన ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రజలంతా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆదరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శిరీష, కల్పన, రాంబాబు, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో జాతీయ రహదారి మాసోత్సవాలు



**మార్టూరు, జనవరి 5, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని మార్టూరులో గల శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురష్కరించుకుని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కే.సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మార్టూరు సీఐ యార్లగడ్డ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు రమణారెడ్డి, రాకేష్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని ఆయన సూచించారు. నేషనల్ హైవే అథారిటి అధికారులు రమణారెడ్డి, రాకేష్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రయాణించేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. అతి వేగం ప్రమాదకరమని, రహదారి సంకేతాలను గమనిస్తూ ప్రయాణించాలని కోరారు. ప్రిన్సిపాల్ సంపత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే రోడ్డు భద్రతలపై అవగాహన పెంచుకోవాలని, తమ తల్లిదండ్రులు కూడా నిబంధనలు పాటించేలా చైతన్యపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో ఏలూరి శేషగిరిరావు,అకడమిక్ డీన్ కార్తీక్,ఇన్‌చార్జిలు రాజ్యలక్ష్మీ, గీత, సునీత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### రుసుం కాశీం పీరా కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ ముక్కు ఉగ్ర, ఆర్ఆర్ రఫీ



**పామూరు, జనవరి 5, ప్రభాతవార్త**
పామూరు పట్టణంలోని సోమవారం స్థానిక అనిల్ గార్డెన్స్ నందు రుసుం కాశీం పీరా కుమార్తె వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్ఆర్ రఫీ, మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు కావేరి రసూల్, షేక్ హాజీ మాలన్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సాంకేతికత అభివృద్ధి ద్వారానే యువతకు ఉపాధి

**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



**దర్శి, జనవరి 5, ప్రభాతవార్త**
డ్రోన్ టెక్నాలజీ పై సోమవారం స్థానిక డిగ్రీ కాలేజీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించాలన్న సంకల్పంతో సాంకేతికత వైపు యువతను నడిపించే దిశగా డ్రోన్‌ల అవసరాన్ని ప్రజల్లో అవగాహన కల్పించి రైతులకు డ్రోన్‌ల ద్వారా సేద్యం అందించే విధంగా అందుకు సంబంధించిన యువతను టెక్నీషియన్‌లుగా తయారు చేసి ఉపాధి పొందే దిశగా ఇలాంటి మంచి కార్యక్రమాలను మన ప్రభుత్వం రూపొందిస్తుందని ఆమె వివరించారు. వెనుకబడిన దర్శి ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధిని తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు పెంచి వలసలు లేని ప్రాంతంగా తీర్చిదిద్ది అభివృద్ధి ప్రాంతంగా మార్చాలన్న సంకల్పంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు చిన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైదనలో పాస్ పుస్తకాల పంపిణీ

**- పాస్ పుస్తకాల కోసం డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయండి - తహశీల్దార్**

**బల్లికురవ, జనవరి 5, ప్రభాతవార్త**
ప్రభుత్వం రైతన్నలకు వెన్ను దన్నుగా నిలిచేందుకు పారదర్శకంగా రీ సర్వే పూర్తి చేసి పాసు పుస్తకాలను రైతులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తహసీల్దార్ రవి నాయక్ అన్నారు. మండలంలోని వైదన గ్రామంలో సోమవారం పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పాస్ పుస్తకాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, ఇందు కోసం ఎవరికి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు వివరించారు. ఒక వేళ ఎవరైనా డబ్బులు ఇవ్వమని ఒత్తిడి చేస్తే తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. రాజకీయాలతో సంబంధం లేని రాజముద్రతో ఉన్న పాస్ పుస్తకాల ద్వారా రైతులకు పూర్తి స్థాయిలో లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. భావితరాల రైతుల వారసులకు సైతం ఏ విధమైన సమస్యలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతన పాస్ పుస్తకాలు అందజేసే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా శ్రీకారం చుట్టారన్నారు. క్షేత్ర స్థాయిలో భూ సమస్యలకు తావు లేకుండా రైతు సోదరులకు ప్రభుత్వంరీ సర్వేతో శాశ్వత పరిష్కారం చూపిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 2100 మంది రైతులకు నూతన పాస్ పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, పోగుల చంద్రశేఖర్, పోగుల కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## 3 న ప్రపంచ తెలుగు మహాసభలో ఉపాధ్యాయులు డాక్టర్ షేక్ జి మస్తాన్ రచన సాహిత్యం

**- మహాసభలో మస్తాన్‌కు గౌరవ సత్కారం**

**పొదిలి, జనవరి5, ప్రభాతవార్త**
మూడు రోజుల పాటు గుంటూరులో జరిగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలలో పొదిలి నిర్మహేశుడిపై కొనకనమిట్ల మండలం వెలిగండ్ల ఏపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ షేక్ జి.మస్తాన్ రచించి ప్రదర్శించిన ముక్త సాహిత్య ప్రక్రియ సభికులను అలరించింది. నీలకంఠ పొదిలి నిర్మహేశ మకుటంతో శతక పద్య ధోరణి కలిగిన నవ ముక్త కాలను వినిపించి సభను మెప్పించి, నిర్వాహకుల చేత సన్మాన సత్కారాలు పొందారు. వివిధ దేశాల నుండి ప్రాంతాల నుండి విచ్చేసిన ఎందో రచయితలు, కవులు, కళాకారులు, సాహిత్య కారులు, మేధావులైన తెలుగు వారి మధ్య తమ ఉపాధ్యాయుడు డాక్టర్ షేక్ జి.మస్తాన్ గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయమని కొనకనమిట్ల ఎంఈఓలు షేక్ దాంగే షరీఫ్, బి.నరసింహారావు అభినందించారు.

## నీలకంఠపురంలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**హనుమంతునిపాడు, జనవరి 5, ప్రభాతవార్త**
మండల పరిధిలోని నీలకంఠ పురం గ్రామంలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ షేక్ నాగూర్ మీరా అధ్యక్షతన సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ హక్కులపై రైతులకు స్పష్టత కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, ఇప్పటి వరకు మండలంలో 220 పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చీకటి వెంకట సుబ్బయ్య, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జి.కృష్ణ చైతన్య, వీఆర్వో, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేయడం నేరం



**తాళ్లూరు, జనవరి 5, ప్రభాతవార్త**
బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తహసీల్దార్ బచ్చల వెంకట రమణారావు,ఎస్ఐ ఎస్.మల్లికార్జునరావులు అన్నారు. దళిత బాహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బాల్య వివాహం చట్టరీత్యా నేరం" వాల్ పోస్టర్ల లను ఆవిష్కరించారు.తహసీల్దార్ మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలలోపు, మగ పిల్లలకు 21 సంవత్సరాలలోపు వివాహాలు చేయటం చట్టవిరుద్ధ నేరం, నిబంధనలకు విరుద్ధంగా వివాహం చేసిన తల్లిదండ్రులు, బంధువులు దోషులుగా తెలిస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.లక్ష విధిస్తారన్నారు.ఎస్ఐ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన పిల్లలు విద్య,ఆరోగ్యం, మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా బాల్య వివాహాలు చేస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్,చైల్డ్ లైన్ నెంబర్ 1098కు, సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి బాల్య వివాహాలను అరికట్టాలన్నారు.ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించి పిల్లలపరిరక్షించాలని ఆయన కోరారు.మండల వ్యవసాయాధికారి బి.ప్రసాద్‌రావుమాట్లాడుతూ బాల్యవివాహాలనునిరోధించడంలో ప్రతిఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని పిల్లల హక్కులను హరించకూడదన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ హనుమంతరావు,ఎన్జీవో ప్రతినిధి పి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కి వ్యతిరేకంగా పంచాయతీ తీర్మానం చేయాలి

**- గ్రామ పంచాయతీల కార్యదర్శులకు ఈఎల్ఎఫ్-2 జేఏసీ వినతి**



**సింగరాయకొండ, జనవరి 5, ప్రభాతవార్త**
విమానాల ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కలికివాయి, సింగరాయకొండ, కనుమళ్ల, మూలగుంటపాడు గ్రామ పంచాయతీలు తీర్మానం చేయాలని ఈఎల్ఎఫ్-2 జేఏసీ సభ్యులు సంబంధిత గ్రామ పంచాయతీల కార్యదర్శులకు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ ప్రాజెక్టు అమలుతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని జేఏసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సింగరాయకొండ జాతీయ రహదారి పై కలికివాయి నుంచి కనుమళ్ల వరకు సుమారు 3.5 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి ఇరువైపులా 500 మీటర్ల వరకు భూసేకరణ చేపట్టనున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. దీని వల్ల సారవంతమైన నివాస, సాగుభూములు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ అంశంపై సంబంధిత గ్రామ పంచాయతీలు ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీకి వ్యతిరేకంగా తీర్మానం చేసి, ఆ తీర్మానాన్ని వెంటనే ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో అందజేస్తామని కార్యదర్శులను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఈఎల్ఎఫ్-2 జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజనుల శ్మశాన స్థలం కబ్జాపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

**- స్పందించిన ఎం.ఆర్.ఓ**





**సింగరాయకొండ, జనవరి 5, ప్రభాతవార్త**
మండలం లోని పాత శింగరాయకొండ గ్రామంలోని రెవెన్యూ సర్వే నంబర్ 105/2లో ఉన్న శ్మశాన వాటిక స్థలం అక్రమ కబ్జాకు గురవుతుండటంపై ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ, యువనేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు బంగారు బాబు, రైతు కూలీ సంఘం నాయకులు నాంచార్లు ఆధ్వర్యంలో గిరిజనుల తరఫున స్థానిక తహసీల్దార్ (ఎం.ఆర్.ఓ)కు సోమవారం వినతిపత్రం సమర్పించారు.గ్రామంలోని నిరుపేదలు, గిరిజనులకు చెందిన శ్మశాన వాటిక స్థలంలో ఒక వ్యక్తి గత కొంతకాలంగా సమాధులను దున్ని అక్రమంగా కబ్జా చేస్తున్నాడని,దీని వల్ల భవిష్యత్తులో అంత్యక్రియలు నిర్వహించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఎం.ఆర్.ఓ దృష్టికి తీసుకువెళ్లారు. శ్మశాన వాటిక స్థలాన్ని వెంటనే కబ్జా నుంచి విడిపించి, చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు. దీనిపై స్పందించిన ఎం.ఆర్.ఓ, శ్మశాన వాటిక స్థలాన్ని తనిఖీ చేసి కబ్జాదారుల నుంచి భూమిని కాపాడుతామని హామీ ఇచ్చారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి రేణమాల మాధవ మాదిగ, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సాగర్, నాయకులు రావినూతల మోహన్, ఎమ్మార్పీఎస్ మండల కోకన్వీనర్లు సూరపోగు మోజెస్ మాదిగ, పొనుగోటి ఉదయ్‌కుమార్ మాదిగ, గిరిజనులు పాల్గొన్నారు.

### పొన్నలూరు ఎస్ఐని కలిసిన తిరుపతిరెడ్డి




**పొన్నలూరు జనవరి 5 ,ప్రభాతవార్త**
పొన్నలూరు నూతన ఎస్ఐగా నియమితులైన పి.సత్యనారాయణ ను వైసీపీ పార్టీ రాష్ట్ర ఆర్టీఐ వింగ్ కార్యదర్శి పిల్లి తిరుపతి రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జీవన ఎరువుల వాడకంపై శిక్షణా కార్యక్రమం




**పొన్నలూరు ,జనవరి 5,ప్రభాతవార్త**
మండలంలోని చెన్నిపాడులో సోమవారం రైతులకు పి.యమ్.ఆర్.కె.వి.వై. క్రింద రబీపంటలలో చేపట్ట వలసిన మేలైన యాజమాన్య పద్ధతులు మరియు జీవన ఎరువుల వాడకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 30 మంది రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు, ఇ.నిర్మలా కుమారి మాట్లాడుతూ నేల ఆరోగ్యం, సంరక్షణ, సేంద్రియ ఎరువుల వాడకం గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు వ్యవసాయాధికారి వి.శేషమ్మ మాట్లాడుతూ రబీ పంటలలో మేలైన యాజమాన్యం పద్ధతులు గురించి,ప్రశ్నా పత్రం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి,కంది, శనగ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు, పొగాకుకు ప్రత్యామ్నాయ పంట సాగు గురించి వివరించారు.అనంతరం రబీ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి వి.రాము,గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ మస్తాన్ బాషా,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కవిత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### దర్శి మోడల్ స్కూల్లో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కొరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**దర్శి, జనవరి 5, ప్రభాతవార్త**
దర్శి మండలం శాంతి నగర్‌లో గల ఏపీ మోడల్ స్కూల్ నందు ఇంటర్ విద్యార్థులకు బోటనీ సబ్జెక్టు బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్‌కే హసీనా భాను తెలిపారు. బోటనీ పీజీతో పాటు బీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు జనవరి 6న మధ్యాహ్నం 1 గంటలకు మోడల్ స్కూల్లో ఇంటర్వ్యూ, డెమో లెసన్ కు హాజరు అవ్వాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు. తాత్కాలిక ప్రాతిపదికన 2025-26 విద్యా సంవత్సరం వరకు మాత్రమే ఈ నియామకం ఉంటుందని తెలియజేశారు.

# వైభవంగా పొట్లపాడు తిరునాళ్ల





**కురిచేడు, జనవరి 5, ప్రభాతవార్త**
మండలంలోని పొట్లపాడులో వేంచేసి యున్న శ్రీ గుత్తికొండ రామయోగి స్వామి తిరునాళ్ల సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం నుంచే స్వామివారిని దర్శించేందుకు భక్తులు వివిధ జిల్లాల నుంచి పొరుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో వచ్చారు. సంతానం లేని వారు స్వామివారి ముందు గల వరమండపంలో వరపడ్డారు. ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు చేసి స్వామికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం కాకతీయ సత్రం వద్ద భారీ ఎత్తున అన్నదానం జరిగింది. రాత్రికి రెండు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసి వాటి వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కురిచేడు ఎస్సై ఎం.శివ జాగ్రత్తలు తీసుకున్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**నాగులుప్పలపాడు, జనవరి 5, ప్రభాతవార్త**
ప్రస్తుత యువత వివేకానందుడి యొక్క ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సి న అవసరం ఎంతైనా ఉందని సుప్రీం కోర్టు వారి ఆదేశాల ప్రకారం వివేకానంద యొక్క జయంతి వారోత్స వాలలో భాగంగా నాగులుప్పలపాడు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు లో సీనియర్ సివిల్ న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ అన్నారు. నాగులుప్పలపాడు జడ్పీ పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అన్ని మండల న్యాయ సేవాధికార కమిటీలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థలలోని ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశం మీద అవగాహన కల్పించారు. అదే విధంగా మత్తు పదార్థాల వినియోగమనే విషయవలయంలో చిక్కుకోవడం ద్వారా భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఆరోగ్యాన్ని,చదువు పాడు చేసుకోవద్దని అదే విధంగా పాఠశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క ప్రవర్తన కనిపెడుతూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రజియా సుల్తానా మాట్లాడుతూ తమ పోలీసు స్టేషన్ పరిధిలోని అన్ని పాటశాలలో లీగల్ టీముల కమిటీలను ఏర్పాటు చేయడంజరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కుమారి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులతో సమావేశమైన గుంటక



**వెలిగండ్ల, జనవరి 5, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెలిగండ్ల జడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి జడ్పీటీసీ కార్యాలయంలో మండల వైఎస్సార్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో వైఎస్సార్ పార్టీ పరిస్థితి పనితీరుపై మండలంలో వైఎస్సార్ పార్టీ భవిష్యత్ కార్యచరణ తదితర విషయాలపై చర్చించారు. అనంతరం మండల కేంద్రమైన వెలిగండ్ల నివాసి ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొరిగే లక్ష్మీనారాయణ తండ్రి గొరిగి వెంకట సుబ్బయ్య ఇటీవల మరణించాడు. సమాచారం తెలుసుకున్న గొరిగ లోఈ్క నారాయణ నివాసానికి వెళ్లి ఆయన తండ్రి గొరిగ వెంకట సుబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఆయన మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చాఇ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్సార్‌పార్టీ ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, వెలిగండ్ల యువ సర్పంచ్ తాతపూడి సురేషన, మాఈ సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, ఎలికా నారాయణ యాదవ్, గజ్జల నాగిరెడ్డి, తాతపూడి నాని, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్న ఎంపీపీ



**వెలిగండ్ల, జనవరి 5, ప్రభాతవార్త**
వెలిగండ్ల మండలంలోని గండ్లసీతారాంపురం గ్రామంలో సోమవారం రైతు పొలాలకు సంబంధించిన పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు రామన మహాలక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూములను రీ సర్వే చేసిన గ్రామాలలో రైతులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. రైతులకు వచ్చిన 191 పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎస్.వాసు, మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీ గ్రామ సభ




**యర్రగొండపాలెం, జనవరి 5, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ సంక్రాంతి– స్వచ్ఛ గ్రామ పంచాయతీ గ్రామ సభ పంచాయతీ కార్యదర్శి పోట్ల రామ సుబ్బయ్య నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ బాధ్యులు ఎరిక్షన్‌బాబు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని, ప్రతి గ్రామానికి కావాల్సి న అభివృద్ధి కార్యక్రమాలను తీర్మాణం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. గ్రామ సభలో పలువురు వక్తలు మార్కాపురం జిల్లా చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,కాపు నాయకులు తోటా మహేష్ నాయుడు, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్తమాసు సుబ్రహ్మణ్యం, పంచాయతీ సిబ్బంది, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రతలో గుడ్లూరు - ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**కందుకూరు జనవరి 5 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన గుడ్లూరు అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ప్రభుత్వం స్వచ్చాంద్ర పేరుతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికిని మండల,పంచాయతీ అధికారులు పట్టించుకోలేదు. దీనితో సోమవారం స్వచ్ఛసంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ కార్యక్రమ సందర్భంగ గుడ్లూరు వచ్చినఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావుకి అపరి శుభ్రత స్వాగతించింది. దీంతో ఆయన సంబందిత అధికారులపై మండిపడ్డారు. ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే..రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి, స్వచ్ఛ గ్రామపంచాయతీ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం గుడ్లూరు వచ్చిన ఎమ్మెల్యేకి రోడ్డుకు రెండువైపులా అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించారు.అనంతరం జరిగిన గ్రామసభలో పారిశుద్ధంపై అధికారులను నిలదీశారు.పెద్ద గ్రామం గుడ్లూరులో ఎటు చూసినా పరిశుభ్రత కనిపించడం లేదని మండిపడ్డారు. రోడ్ల వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, ఇళ్ల వ్యర్థాలు అన్ని రోడ్ల పక్కనే పారవేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. వ్యాపారస్తులు కూడా రోడ్లపై చెత్త పడవేస్తున్నారని చెప్పారు. దీనిపై ఎన్నిసార్లు చెప్పినా అధికారుల్లో చలనం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్త సేకరణ, తడి పొడి చెత్త వేరు చేసే విధానం, దుకాణాల దగ్గర డస్ట్ బిన్ ఏర్పాటు లాంటి విషయాలపై ప్రజలకు కనీస అవగాహన ఎందుకుకల్పించలేదని పంచాయతీ కార్యదర్శిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అధికారుల లోపభూయిష్టమైన అజమాయిషీని ఆక్షేపించారు.వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇందుకు పంచాయతీలోగల రూ.28లక్షలును వినియోగించుకోవాలని సూచించారు. విరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలుంటాయని ఎమ్మెల్యే ఘాటుగా హెచ్చరించారు. గ్రామసభలో మహాత్మా గాంధీ చిత్రపటానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు, సర్పంచ్ పాలకుర్తి శంకర్, డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ గోవర్ధన్, ఏపీఎం చినబాబు సొసైటీ అధ్యక్షులుదామా వెంకటేశ్వర్లు,ఎంపిటిసి చెన్నారెడ్డివరమ్మ, టిడిపిఅధ్యక్షులు జనిగర్ల నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## రూ.4500 కోట్ల రూపాయలు మేరకు విద్యుత్ ట్రూ ఆఫ్ ఛార్జీలు
## ప్రభుత్వం భరించడం సీఎం చంద్రబాబు నిర్ణయం హర్షణీయం



**సంతనూతలపాడు, జనవరి 5, ప్రభాతవార్త**
గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో పేరుకుపోయిన 4498 కోట్ల రూపాయల విద్యుత్ ట్రూ ఆఫ్ ఛార్జీలను వినియోగదారులపై పడకుండా కూటమి ప్రభుత్వంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం ఎంతో హర్షనీయమని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఎమ్మెల్యే విజయ్ కుమార్ తెలిపారు. 2019-2024 సంవత్సరాల మధ్య వైసీపీ పాలనలో ఈ విద్యుత్ ఛార్జీలు పేరుకుపోయినట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు. దీనిపై ప్రజలపై ఎటువంటి భారం పడకుండా ప్రభుత్వమే భరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం చేపట్టడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే విజయ కుమార్ వెల్లడించారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి– సంక్షేమం ముందంజలో ఉన్నట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు. వైసీపీ పాలనలో పలుమార్లు విద్యుత్ ఛార్జీలను పెంచినట్లు ఆయన ఆరోపించారు. గత ఎన్నికల ముందు వైసీపీ విద్యుత్ ఛార్జీలు పెంచమని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తదుపరి పలుమార్లు విద్యుత్ ఛార్జీలను పెంచినట్లు ఆయన వెల్లడించారు.నేడువిద్యుత్ భారాన్ని ప్రజలపై పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం చేపట్టడం ఎంతో హర్షణీయమని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పేర్కొన్నారు. వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో విద్యుత్ రంగాన్ని గాడిలో పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో టెన్త్‌లో నూరు శాతం ఫలితాలే లక్ష్యం

**- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి**

**- జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మానాయక్**




**మార్కాపురం, జనవరి 5 ప్రభాతవార్త**
మార్కాపురం జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్ ఆదేశించారు. సోమవారం మార్కాపురం ఎంపీడీఓ కార్యాలయంలో మార్కాపురం, బెస్తవారిపేట, గిద్దలూరు, కనిగిరి డివిజన్ల పరిధిలోని 44 వసతి గృహాల సంక్షేమ అధికారులతో (ఏఎస్‌డబ్ల్యూఓ,హెచ్‌డబ్ల్యూఓ) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఇప్పటికే స్టడీ మెటీరియల్ అందించామని, ప్రతి విద్యార్థి ఉత్తమ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఏబీసీడీ గ్రేడింగ్‌లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, వారిని మెరుగైన స్థాయికి తీసుకురావాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని, విద్యార్థులకు కాచి వడపోసిన మంచినీరు అందించడంతో పాటు నెలకు ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. వసతి గృహాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మరమ్మతు పనులను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్డబ్ల్యూఓ రామకృష్ణారెడ్డి, జిల్లాలోని వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లా అభివృద్ధికి మైలురాయి

**- శ్రీశైలం, దొనకొండ, కురిచేడు మార్కాపురం జిల్లాలో కలపాలి : బీజేపీ నేత ఏలూరి**




**మార్కాపురం, జనవరి 5, ప్రభాతవార్త**
పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్ష మేరకు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, కూటమి ప్రభుత్వానికి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పశ్చిమ ప్రాంత ప్రత్యేక జిల్లా డిమాండ్‌ను విస్మరించిందని అన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పరిశ్రమలు, పెట్టుబడులు రానున్నాయని, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలతో యువతకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పారిశ్రామిక కేంద్రాలైన దొనకొండ, కురిచేడు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని కోరుతూ త్వరలోనే ప్రభుత్వ పెద్దలను కలుస్తానని వెల్లడించారు. నూతన జిల్లా పశ్చిమ ప్రకాశం అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు తంగిరాల అశోక్‌రెడ్డి, చిన్నయ్య, సతీష్, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అర్జీలకు సత్వర పరిష్కారం ఇవ్వాలి

**- మీ కోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం**

**- మార్కాపురం జిల్లాలో తొలి మీకోసంకు 350కి పైగా అర్జీలు**

**- వచ్చే వారం నుంచి కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్ ప్రారంభం**

**- జిల్లా ఏర్పాటుతో ప్రజలకు అధికార యంత్రాంగం మరింత చేరువ**




**మార్కాపురం, జనవరి 5, ప్రభాతవార్త**
రెవెన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో తొలి జిల్లాస్థాయి మీకోసం కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 350కు పైగా అర్జీలు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలలో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించిన సమస్యలే ఉన్నాయని పేర్కొన్నారు. భూ ఆక్రమణలు, వేరే వ్యక్తుల పేరుతో ఆన్‌లైన్ రికార్డులు,అసైన్మెంట్ సమస్యలు, ఇంటి స్థలాలకు సంబంధించిన అర్జీలు ప్రధానంగా వచ్చాయన్నారు. ప్రభుత్వం రెవెన్యూ అధికారాలను కిందిస్థాయికి బదలాయించిన నేపథ్యంలో, జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారాలను ఆర్డీవోలకు, డివిజన్ అధికారి స్థాయి అధికారాలను తహశిల్దారులకు కేటాయించిందని తెలిపారు. మీకోస్మ కార్యక్రమంలో అర్జీ ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం ప్రజల్లో ఉన్నందున రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వచ్చే వారం నుంచి మీకోస్మ కార్యక్రమంతో పాటు కలెక్టరేట్‌లో రెవెన్యూ క్లినిక్ కూడా నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. మార్కాపురం జిల్లా ఏర్పడటం వల్ల ప్రజలకు అధికార యంత్రాంగం మరింత చేరువ అయిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఒంగోలు కలెక్టరేట్‌లో ఉన్న రికార్డులను మార్కాపురం తెప్పించి రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీధర్ రెడ్డి, జాన్సన్‌లు కలెక్టర్‌తో కలిసి అర్జీలు స్వీకరించారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### విస్తృత ఏర్పాట్లు :

మార్కాపురం జిల్లా ఏర్పడిన తరువాత కలెక్టరేట్‌లో తొలిసారిగా మీకోసం కార్యక్రమం నిర్వహించడంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. నియోజకవర్గాల వారీగా అర్జీలు రాసేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి, సమాచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అర్జీదారులను సంబంధిత శాఖల అధికారుల వద్దకు పంపేందుకు ప్రత్యేక వాలంటీర్లను నియమించారు. భద్రతాపరంగా పోలీసులు పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో టెంట్లు, కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు కల్పించారు. ఏర్పాట్లపై అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, జిల్లా ఏర్పాటుతో తమ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయనే విశ్వాసం వ్యక్తం చేశారు.

## మార్కాపురం జిల్లాలో తొలి ప్రజా ఫిర్యాదుల వేదికలో 48 ఫిర్యాదుల స్వీకరణ

**- బాధితులకు సత్వర న్యాయమే లక్ష్యం : జిల్లా ఇన్చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు**

**- కొత్త జిల్లాలో ప్రజలకు మరింత చేరువైన పోలీస్ సేవలు**

**- ఫిర్యాదులపై తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు**




**మార్కాపురం, జనవరి 5 ప్రభాతవార్త**
నూతనంగా ఏర్పాటు అయిన మార్కాపురం జిల్లాలో తొలిసారిగా ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా ఇన్చార్జి ఎస్పీ వి హర్షవర్ధన్ రాజుఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మొత్తం 48 ఫిర్యాదులు స్వీకరించారు. కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం మొదటిసారిగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచివచ్చిన ఫిర్యాదిదారుల వ్రాతపూర్వక వినతులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో సత్వరంగా పరిష్కరిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, మహిళల సమస్యలు, ఆర్థిక తగాదాలు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత పోలీస్ అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్య తీవ్రతను బట్టి వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. వృద్ధులు, నడవలేని పరిస్థితిలో ఉన్న బాధితుల ఫిర్యాదులను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకొని, అవసరమైతే సంఘటన స్థలాలకు వెళ్లి పరిశీలించి న్యాయం చేయాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి నిరక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. కొత్త జిల్లాలో జిల్లా కేంద్రంలోనే ప్రజలు ఉన్నతాధికారులను నేరుగా కలిసి తమ సమస్యలు తెలియజేసుకునే అవకాశం కలగడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల విశ్వాసమే పోలీస్ శాఖకు బలమని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథము ప్రచారం



**కొమరోలు, జనవరి 5, ప్రభాతవార్త**
మండలంలోని పుల్లారెడ్డి పల్లె, ఎర్రంశెట్టి పల్లె, గోహరపల్లె గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక గిద్దలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. భగవద్గీత జ్ఞానం ప్రకారం క్రాంతి అంటే తిరుగుబాటు అని, సంక్రాంతి అంటే మనిషిలోని దుర్గుణాలపై తిరుగు బాటు అని, సుఖ భోగ వాంఛలను అగ్నికి ఆహుతి చేయాలని భోగి మంటలు అనే అగ్నిలో కోరికలు, సకల కర్మలు కాల్చివేసెందుకు గుర్తు అని తెలుసుకోవాలన్నారు. కోరికలు, కర్మలు పూర్తిగా లేకుండా పోతే ఉత్తరాయణం రోజు మోక్షం కలిగి విముక్తి కలుగుతుంది. కాబట్టి సంక్రాంతిని పెద్ద పండుగ అంటారని తెలియజేశారు. దక్షిణాయణంలో చివరి రోజును భోగి పండుగ అంటారు, కర్మలు అనే కట్టెలు కాలిపోవాలి అని భోగి రోజున కట్టెలు కాలుస్తారు. అలా అనేక జన్మల కర్మలను కాల్చుకుని యోగులు ఉత్తరాయణంలో మోక్షం పొందుతారు. కాబట్టి దైవ జ్ఞానం తెలుసుకుని ప్రజలందరూ జ్ఞానులుగా, యోగులుగా మారి జ్ఞానాగ్నితో కర్మలు కాల్చుకోవాలి అనే ఈ పండుగల అంతరార్థంను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అన్నారు. కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక గిద్దలూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు శివకుమార్, శ్రీకాంత్,వెంకటేష్, ఖాదర్, స్వాతి, భాగ్యం, సుభాషిణి, పుల్లమ్మ, పార్వతిలు పాల్గొన్నారు.

## కొనగానివారిపాలెం గ్రామంలో
## ప్రభుత్వ రాజముద్రతలతో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**సంతనూతలపాడు, జనవరి 5, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం కొనగానివారిపాలెం గ్రామంలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో రీ సర్వే తదుపరి ప్రభుత్వ రాజముద్రలతో ఏర్పాటు చేసిననూతనపట్టాదారు పాస్‌పుస్తకాలను తహశీల్దార్ ఎస్.ఎల్ నారాయణరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, కొనగానివారిపాలెం సర్పంచ్ నాదెండ్ల మల్లయ్య తదితరులు రైతులకు పంపిణీ చేశారు.రీ సర్వే తదుపరి రైతులకు సంబంధించి భూములు విస్తీర్ణాలను పక్కాగా ఆన్‌లైన్‌లో తదుపరి పట్టాదారు పాస్‌పుస్తకాల్లో నమోదుచేసి రైతులకు ఇస్తున్నట్లు తహసీల్దార్ నారాయణరెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ వీఆర్వో కే.రవికుమార్ పర్యవేక్షించారు. మొదటి రోజున సోమవారం నాడు 47 మంది రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి ఆర్.జ్యోతి,గ్రామ టీడీపీనాయకులు నాదెండ్ల ఆంజనేయులు, చుండూరి శ్రీనివాసరావు, గ్రామ సర్వేయర్ అనూష, రైతులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమం



**త్రిపురాంతకం, జనవరి 5,ప్రభాతావార్త**
మండల కేంద్రంలో మార్కాపురం రోడ్ రవాణా అధికారి మాధవరావు ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్స వాలు నిర్వహించారు. త్రిపురాంతకం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ శివబసవరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వాహనదారులు వాహనం నడిపే సమయంలో హెల్మెట్,సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి అని అన్నారు.వాహనం నడిపే వారు ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, అలాగే మద్యం సేవించి కూడా వాహనం నడపరాదనీ సూచించారు. ఎక్కువ మంది వాహనదారులు మద్యం సేవించి,ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ద్వారానే ప్రమాదాలకు గురి అవుతున్నట్లు వివరించారు. ఇటీవల కాలంలో దూపాడు సమీపంలో గొబ్బురుకు చెందిన ఒక వ్యక్తికి 7మంది పిల్లలని, అతను ప్రమాదానికి గుర్రై చనిపోయాడు. అతనికి ఎటువంటి ఇన్సూరెన్స్, సరైన పత్రాలు లేక ప్రభుత్వం నుండి ఎటువంటి లబ్ధి తన కుటుంబానికి దక్కలేదని వివరించారు. హెల్మెట్ ధరిస్తే తలకు గాయం కాకపోతే బ్రతికే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ప్రమాద సమయంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్ సమయంలో పోలీస్, అంబులెన్స్ వారికి సంచారం అందించి వారి ప్రాణాలు కాపాడితే వారికి ప్రభుత్వం నుండి రూ.5వేల నగదు బహుమతిగా అందించడం జరుగుతుందని అన్నారు. ఫోన్ చేసి చెప్పిన వారిని కేసులో ఇరికించడం జరుగుతుంది అనే భ్రమను ప్రజలు వీడాలన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్,వాహనానికి సంబంధించిన సరియైన పత్రాలు ఉంచుకోవాలన్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి పర్యవేక్షణ మేనేజర్ మల్లికార్జున రెడ్డి, జాతీయ రహదారి టోల్ గేట్ సిబ్బంది, పోలీసు సిబ్బంది, వాహనదారులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన రజక నూతన కార్యవర్గం



**వేటపాలెం, జనవరి 5, ప్రభాతవార్త**
మండల రజక అభివృద్ధి సంఘం నూతన కార్యవర్గం ఎమ్మెల్యే మాలకొండయ్యను సోమవారం నాడు పార్టీ క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. కూటమి ప్రభుత్వం రజకులను అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. రజకుల సమస్యలను సవివరంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి అవసరమైన కార్యచరణ చేపడతామని హామీ ఇచ్చారు రజకుల అభివృద్ధి కోసం తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ చైర్మన్ కొన్నే కోటేశ్వరరావు, అధ్యక్షులు వసంత చెన్నకేశవరావు, సెక్రటరీ పూరిమెట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ జి రాం జీ అవగాహన గ్రామ సభలు



**వేటపాలెం, జనవరి 5, ప్రభాతవార్త**
వేటపాలెం మండలంలోని తొమ్మిది గ్రామ పంచాయతీల నందు సోమవారం నాడు ప్రత్యేక గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్టును వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గర్ అండ్ అజీవ్ కమీషన్‌గా పేరు మార్పు, స్వచ్ఛ సంక్రాంతి శానిటేషన్ డ్రైవ్ గురించి చర్చించారు. గతంలోని ఎన్ఆర్ఈజీఎస్ కింద 100 రోజుల పని వికసిత్ భారత్ జీ రామ్ జీ ద్వారా 125 రోజుల పని కల్పన జరుగుతుందన్నారు. అదేవిధంగా సంక్రాంతి శానిటేషన్‌లో భాగంగా వ్యర్థాలను శాస్త్రీయంగా వేరు పరచాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రత అంశాలపై గ్రామస్తుల తో ముఖాముఖిగా చర్చించారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాలు విజయవంతం అవుతాయని సూచించారు.

# పొగాకుపై జీఎస్టీని తగ్గించాలి




**కురిచేడు, జనవరి 5, ప్రభాతవార్త**
సెంట్రల్ ఎక్సైజ్ చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం పొగాకుపై 26శాతం ఉన్న జీఎస్టీని 40 శాతానికి పెంచి రైతులకు తీరని అన్యాయం చేసిందని పొగాకు రైతులు పేర్కొంటున్నారు. కురిచేడు మండల పొగాకు సాగు రైతులు సోమవారం నాడు క్యూరింగ్ పందిరుల వద్ద ప్లకార్డులు పట్టుకుని కూలీలతో పాటు నిరసన వ్యక్తం చేశారు.అసలే పొగాకు సరైన దిగుబడి రాక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రైతులు మరింత అప్పుల ఊబిలోకి వెళ్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వెంటనే స్పందించి జీఎస్టీని రద్దు చేయాలని కోరారు.

# పోకూరు గ్రామ సభలో పాల్గొన్న ఎంపీడీవో

**వలేటివారిపాలెం, జనవరి5 , ప్రభాతవార్త**
వలేటివారిపాలెం మండల పరిధిలోని పోకూరు గ్రామం నందు గ్రామ సభ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీడీవో వై.శంకరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సచివాలయ సిబ్బందిక పలు సూచనలు చేశారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, గ్రామ సర్పంచ్, సచివాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ నవులూరి సుబ్బానాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**లింగసముద్రం, జనవరి 5, ప్రభాతవార్త**
చెత్త రహిత గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని ఎంఈఓ-1 కే.మాల్యాద్రి సూచించారు. మండలంలోని మొగిలిచర్ల, ఆర్ఆర్‌పాలెం గ్రామాలలో ప్రత్యేక గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్‌గా ఆయన పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ సంక్రాంతి– స్వచ్ఛ గ్రామ పంచాయతీలు 2026 సంవత్సరానికి గాను గ్రామాలకు ఉపయోగపడే ఉపాధి హామీ పనులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలిచర్ల సచివాలయ సెక్రటరీ పృధ్వీరాజ్, టీడీపీ నాయకులు వెంగళరావు, వెలుగు సీసీ నారాయణమ్మ, ఉపాధి శ్రామికులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### ఒకటవ వార్డులో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ఉగ్ర
## ఆదేశాలతో మౌలిక వసతుల క్షేత్ర స్థాయి పరిశీలన




**కనిగిరి, జనవరి 5, ప్రభాతవార్త**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం కనిగిరి పట్టణంలోని ఒకటవ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధిపై సమగ్ర క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. డ్రైనేజీ, శానిటేషన్, స్ట్రీట్ లైట్స్‌తో పాటు ఇతర ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్‌తో కలిసి సంబంధిత ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి సమస్యలను నేరుగా తెలుసుకున్న అధికారులు, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఉగ్ర ఎప్పటికప్పుడు మౌలిక వసతులపై పర్యవేక్షణ చేస్తూ అధికార యంత్రాంగానికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇస్తున్నారని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, ఒకటవ వార్డు అధ్యక్షుడు ఓబులిశెట్టి ముకుంద, కేఎస్ఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఇలాంటి సమన్వయ పరిశీలనలు మరింత ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

### ఇందిర కాలనీ బాల చెన్నమ్మ జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రికి బెడ్ విరాళం



**కనిగిరి జనవరి 5, ప్రభాతవార్త**

కనిగిరి టౌన్ ఒకటో వార్డు ఇందిరా కాలనీలో నివాసముంటున్న మిరపల్లి బాల చెన్నమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు త్రినాథ్ గురు స్వామి సోమవారం కనిగిరి గవర్నమెంట్ హాస్పిటల్‌కు ఒక బెడ్‌ను విరాళంగా అందజేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు తిరుపతిరెడ్డి, వెంకట సుబ్బయ్య, సునీత పాల్గొని దాతను అభినందించారు. అలాగే ఒకటో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముకుంద, ధనలక్ష్మీ తదితరులు పాల్గొని, సమాజ సేవలో ఇటువంటి కార్యక్రమాలు మరింత మంది చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రజా సేవా భావంతో చేసిన ఈ విరాళం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆసుపత్రి సిబ్బంది పేర్కొన్నారు.

## ప్రైవేటు స్కూల్లో ఉచిత డెంటల్ క్యాంప్‌పై భిన్నాభిప్రాయాలు

### - ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించాలని పేద విద్యార్థుల విజ్ఞప్తి



**కనిగిరి, జనవరి 5, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్ఫూర్తితో కనిగిరి పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దొడ్డ సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పీఎంకే క్లినిక్(మస్తాన్ క్లినిక్) సహకారంతో ఉచిత మెగా డెంటల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుంచే దంత ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, దంత సమస్యలను ముందుగానే నివారించుకునేలా జాగ్రత్తలు తెలుసుకోవడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యఓఉడు షేక్ ఫిరోజ్, పీఏసీఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, తెలుగు యువత కార్యదర్శి మోహన్, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అయితే ఈ మెగా ఉచిత డెంటల్ క్యాంపును ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో నిర్వహించడంపై కొందరు ప్రజలు, పేద విద్యార్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించి ఉంటే ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా ఉండేదని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించాలని పలువురు సూచించారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ తెలుగు యువత నాయకత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి, ఇలాంటి ఉచిత వైద్య కార్యక్రమాలను అక్కడ కూడా నిర్వహించాలని ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులు కోరుతున్నారు.

### నూతన మున్సిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్‌కు టీడీపీ నేతల సన్మానం




**కనిగిరి, జనవరి 5, ప్రభాతవార్త**

కనిగిరి నూతన మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పర్వతనేని శ్రీధర్‌బాబును సోమవారం కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చిత్రపటాన్ని అందజేశారు. పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయల మెరుగుదలపై సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షుడు అచ్చాల వి,గుడిపాటిఖాదర్, షేక్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ బుల్ల బాలబాబు, షేక్ ఖాజా రెహమాన్, షేక్ అఖిల్, రీటా ఫయాజ్, మస్తాన్ బాబు, వెన్న శ్రీనివాసరెడ్డి, ఉండేలా శ్రీనివాసరెడ్డి, ఐవీ నారాయణ, పీఏసీఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, కొలిపర్తి మారుతి కుమార్, నారపుశెట్టి నరసయ్య నాయుడు,తమ్మినేని సురేంద్రరెడ్డి, షేక్ గయాజ్, శిర్డీ సాయిబాబా దేవస్థానం అధ్యక్షుడు కొప్పరపు సత్యాలు, కోట సురేష్, కొల్లూరి శ్రీనివాసులు, బి.రామ సుబ్బారెడ్డి, నజముద్దిన్, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, పాతూరు నాగ,గోనుగుంట పవన్ కుమార్, షేక్ ఇస్మాయిల్, ఏనుగు శ్రీనివాసరెడ్డి, పాలూరి సత్యం, కొబ్బరిబోండాల సుబ్బారావు, పచ్చవ చంద్రశేఖర్, ముకుంద, ఎడవల్లి మనోజ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే అనుబంధ సంఘాల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ ఇన్‌చార్జీలు, కేఎస్ఎస్ సభ్యులు, సీనియర్ నాయకులు హాజరై నూతన కమీషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు - అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేస్తే కనిగిరి మరింత ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు.

## మంత్రి పొంగూరి నారాయణని కలిసిన గురునాథం



**లింగసముద్రం, జనవరి 5, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణ కందుకూరు విచ్చేసిన సందర్భంగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రిని లింగసముద్రం మండల టీడీపీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈగలపాడులో కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ



**పొదిలి, జనవరి 5, ప్రభాతవార్త**

పొదిలి మండలం ఈగలపాడు గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రలతో కూడిన కొత్త పాస్ పుస్తకాలనుతహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈగలపాడు గ్రామానికి మొత్తం 530 పాస్ పుస్తకాలు వచ్చాయని తెలియజేశారు. గత ప్రభుత్వంలో పట్టాదారు పాస్ పుస్తకాలు,భూమి యాజమాన్యపు హక్కు పత్రాలు పాలకుల వ్యక్తుల ఫొటోలతో ముద్రించి రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంరైతులకు ప్రభుత్వ రాజముద్రలతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు, ఈగలపాడు వీఆర్వో వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ చిన్నపరెడ్డి ఎర్రరెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు భోగిరెడ్డి కోటిరెడ్డి, టీడీపీ కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### మదురై మీనాక్షి అమ్మవారిని దర్శించుకున్న
### బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్



**చీరాల, జనవరి 5, ప్రభాతవార్త**

కేంద్ర హోంమంత్రిత్వశాఖ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు మదురై వెళ్ళిన లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్,నేడు తమిళనాడులోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మదురై మీనాక్షి అమ్మవారిని దర్శించుకున్నారు. మదురై పర్యటనలో భాగంగా ఆలయానికి చేరుకున్న ఎంపీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మీనాక్షి అమ్మవారిని, సుందరేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజలు అభివృద్ధి చెందడమే ప్రభుత్వ లక్ష్యం



**పుల్లలచెరువు, జనవరి 5, ప్రభాతవార్త**

గ్రామాలు అభివృద్ధి చెందటమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశంగా ఈ ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించడం అని ఎంపీడీవో మరియదాసు అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో స్వచ్ఛ సంక్రాంతి- స్వచ్ఛ గ్రామం జల సురక్ష ఉపాధి హామీ చట్టం 2025 పై ప్రత్యేక గ్రామ సభలు సర్పంచ్‌ల అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.మరియదాసు పాల్గొని గ్రామ సభలో చర్చించిన అంశాలపై చర్చించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మీ గ్రామాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారికి సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు వస్తాయని అందును బట్టి ప్లాస్టిక్ వాకడం తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆయన తెలిపారు. అంతే కాకుండా ప్రతి కుటుంబం కనీసం ఒక్క మొక్కనైనా నాటాలి అని, తాగునీటిని వృధా చేయకూడదని ఆయన తెలిపారు. ఈ విషయాలు ప్రతి ఒక్కరి బాధ్యత అని వారికి గుర్తు చేశారు. అనంతరం ఆయన వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌ఘర్ అజీవికా మిషన్‌లో భాగంగా ఉపాధి హామీ పథకంలోని పని రోజులకు 100 నుంచి 125 రోజులకి పెంచడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి కుటుంబానికి ఉద్యోగ అవకాశాలు స్వయం ఉపాధి స్థిర ఆదాయం కల్పించి రాబోయే 2047 నాటికి భారత్‌ను వికసిత్ దేశంగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇందులో భాగంగా యువతకు నైపుణ్య అభివృద్ధి కోసం శిక్షణ, ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలియజేశారు. గ్రామాన్ని ఆరోగ్యవంతమైన,పచ్చని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ఈ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, గ్రామాల్లోని ప్రజలు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు ఇష్టంగా చదవాలి - సామాజక కార్యకర్త వెంకటరావు



**సంతమాగులూరు, జనవరి 5, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన సంతామగులూరులోని గ్రంధాలయములో ఆదివారం చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించినట్లు గ్రంథపాలకులు బాదం విజయభాస్కరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఎం. వెంకట్రావు సమాజంలో విద్యార్థులు పాత్రపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారన్నారని గ్రంథ పాలకులు బాదం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు.

### వెల్లలచెరువు సొసైటీ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి గుండెపోటుతో మృతి



**సంతమాగులూరు, జనవరి 5,ప్రభాతవార్త**

మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన సొసైటీ మాజీ ఉపాధ్యక్షుడు యర్రంరెడ్డి శ్రీనివాసరెడ్డి(60) సోమవారం గుండెపోటుతో ఆయన నివాసంలో మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. యర్రంరెడ్డి వేకువజామున తన చిరకాల మిత్రుడు అంగలకుదిటి కోటేశ్వరరావుకు ఫోన్ చేసి, తనకు ఆరోగ్యం బాగాలేదని చెప్పగా నరసరావుపేటలోని ఆస్పత్రికి తరలించేందుకు ఆటోను యర్రంరెడ్డి ఇంటి వద్దకు పంపారు. అయితే అప్పటికే యర్రంరెడ్డి మృతి చెందారని కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. యర్రంరెడ్డి గత 35ఏళ్లగా వెల్లలచెరువులో పశు పోషకుల నుంచి పాల సేకరణ చేస్తూ గ్రామస్థులకు సుపరిచితులుగా, వారి ఆదరాభిమానాలు చురుగొన్నారు. వెల్లలచెరువు సొసైటీ ఉపాధ్యక్షుడు గాను, సొసైటీ త్రిసభ్య కమిటీ సభ్యులుగా ఆయన పని చేసి ఉన్నారు. శ్రీనివాసరెడ్డి మరణవార్త తెలుసుకున్న పలువురు రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా యర్రంరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ చింతా రామారావు, జయలక్ష్మి పవర్ ప్లాంట్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కే చంద్రబాబు, మాజీ సొసైటీ అధ్యక్షులు చింతా శ్రీధర్‌బాబు, సొసైటీ అధ్యక్షులు బెల్లంకొండ ఏడుకొండలు,మాజీ అధ్యక్షులు చింతా వెంకటరాయుడు, చింతాగోవిందరావు, మోటుపల్లి కోటేశ్వరరావు, అలవాల గ్రామానికి చెందిన అన్నవరప్పాడు మేజర్ నీటిసంఘం మాజీ అధ్యక్షులు మొండెద్దుల రమణారెడ్డి, ఆదర్శ మల్టీమీడియా అసోసియేషన్ అధ్యక్షులు అంగకుకుదిటి కోటేశ్వరరావు,గౌరవ సభ్యులు షేక్ ఖాదర్ మస్తాన్, గ్రామస్తులు ఉన్నారు.

### సెయింట్ ఆన్స్ కాలేజీ లేడీస్ హాస్టల్ మెస్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**వేటపాలెం, జనవరి 5, ప్రభాతవార్త**

సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో లేడీస్ హాస్టల్‌కు నూతనంగా నిర్మించిన మెస్ భవనాన్ని చీరాల ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో సెయింట్ ఆన్స్ కళాశాల ఒకటిగా నిలుస్తోందని అన్నారు. కళాశాల విద్యార్థులు విద్యా, క్రీడలు, ఇతర రంగాల్లో విశేష ప్రతిభ కనపరుస్తుండడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కళాశాల యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా కళాశాల 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్, డైరీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే, ఆయన సతీమణిని కళాశాల మేనేజ్‌మెంట్ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక వసతులతో మెస్ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ బి.ఫణిరాజు, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, డాక్టర్ సి.సుబ్బాఅవు, వివిధ అధ్యాపకులు పాల్గొన్నారు.



### కోటతిప్పల గ్రామంలో మీ భూమి
#### - మీ హక్కు కార్యక్రమం
#### - పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**హనుమంతునిపాడు, జనవరి 5, ప్రభాతవార్త**

హనుమంతునిపాడు మండలం కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కోటతిప్పల గ్రామంలో సోమవారం ప్రభుత్వ రాజముద్రతో మీ భూమి..మీ హక్కు కార్యక్రమాన్ని నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. భూహక్కుల భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గుమ్మాకొండయ్య, ఉపాధ్యక్షులు కొండపురెడ్డి రమణారెడ్డి, బూత్ ఇన్‌చార్జి వేమారావు,మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముప్వా రాజేంద్ర, దశరథ రామరాజు, లక్ష్మీ నరసరాజు, తిరుపతయ్య, వెంకటనారాయణ, వీఆర్వో గురుస్వామి పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై పాస్‌పుస్తకాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీ భూమి-మీ హక్కు కార్యక్రమం ద్వారా రైతులకు తమ భూములపై పూర్తి హక్కు భద్రత కలుగుతుందని, భూ వివాదాలకు చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతులకు ఎంతో మేలు చేస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



## గోపాలపురం గ్రామంలో విద్యుత్ అదాలత్




**అద్దంకి , జనవరి 5, ప్రభాతవార్త**

వినియోగదారుల సంతృప్తే ధ్యేయంగా ప్రజల చెంత సమస్యలను పరిష్కరించేందుకు గాను, విద్యుత్ శాఖ పై ప్రజలు సంతృప్తి స్థాయిని పెంచే విధంగా వినియోగదారుల విద్యుత్ అదాలత లను ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నారు. మంత్రి ఆదేశాల మేరకు సోమవారం గోపాలపురం గ్రామంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించారు. గతంలో యర్రా రాఘవయ్య మిగిలిన గ్రామస్తులు పలుమార్లు మంత్రిని కలిసి గ్రామంలో పూర్తిస్థాయిలో స్తంభాలను మార్చి కొత్త లైన్లతో ఆధునికరించాలని, సమీపంలో ఉన్న అద్దంకి మాదిరిగా త్రీ ఫేస్ పరివర్తకాలు ఏర్పాటు చేయాలని, గ్రామమునకు త్రి ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరిన మేరకు మంత్రి ఆదేశాలతో పాత లైన్ల స్థానంలో కొత్త లైన్లు వెయ్యడం ,పాత స్తంభాల స్థానంలో 380 కొత్త స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది. నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా కోసం నాలుగు 63 కెవి పరివర్తకాలను కొత్తగా ఏర్పాటు చేశారు. గ్రామంలో పనులు పూర్తి అయిన సందర్భంగా విద్యుత్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ నల్లూరి మస్తాన్ రావు గ్రామంలో పర్యటించి జరిగిన పనులను పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పరివర్తకములను విద్యుతీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరిగిన విద్యుతీకరణ పనులకు గాను 1 కోటి 15 లక్షల రూపాయల వ్యయం అయినట్లుగా తెలిపారు. గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో నెలకు 200 యూనిట్ల కంటే తక్కువ వినియోగం కలిగిన వినియోగదారుల ఇళ్లకు పీఎం సూర్యఘార్ పథకం కింద రెండు కిలోవాట్ల సామర్థం కలిగిన సోలార్ ప్లేట్లను అమర్చడం జరుగుతుందని అందుకుగాను అనువైన ఇళ్ళను గుర్తించి ఆయా వినియోగదారులకు నెలకు 200 రూపాయలు అద్దెగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సమీక్షలో భాగంగా విద్యుత్ సిబ్బంది పనితీరు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులందరికీ విద్యుత్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని విద్యుత్ సిబ్బందిని సంప్రదించుట కొరకు వారి యొక్క మొబైల్ నెంబర్లను పంచాయతీ ఆఫీసు నందు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ దామోదరం, సహాయ నిర్వాహక ఇంజనీర్ ప్రసాద్, గ్రామస్తులు ఎర్ర రాఘవయ్య, ఎర్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసిన లస్కర్లు



**అద్దంకి,జనవరి 5,ప్రభాతవార్త**

భారీ నీటి పారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుని అద్దంకి డివిజన్ పరిధిలోని లస్కర్లు కుక్కపల్లి ఆంజనేయులు చొరవతో సోమవారం సచివాలయం కలిసి జీతాలు,ఉద్యోగ భద్రతపై వినతి పత్రం అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు. మంత్రిని కలిసిన వారిలో నాని, సుధా, హర్షా, బ్రహ్మయ్య, అంకమ్మరావు, శివారెడ్డి, వెంకట్, ఏసుదాను, మోహన్, వీరాస్వామి, విజయ్ తదితరులు వున్నారు.

# అద్దంకికి 100 బెడ్ల అసుపత్రి తెస్తే

### - మంత్రి ఆఫీసు ముందు సెల్యూట్ చేస్తా - అద్దంకి వైసిపి ఇన్‌చార్జి అశోక్ కుమార్ వెల్లడి

**అద్దంకి, జనవరి 5, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం 18నెలల కాలంలో అభివృద్ధిపై ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారని అద్దంకి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు విషయంలో కూటమి ప్రభుత్వం మాట్లాడుతున్న వాదనలో ఆ ఎయిర్‌పోర్టు విషయంలో ఎవరు ఏమి చేశారో ప్రజలందరికీ తెలుసు అని ఆయన అన్నారు. అయితే అద్దంకి నియోజకవర్గానికి రాబోయే 3ఏళ్ళలో 100పడకల ఆసుపత్రిని మంత్రి మంజూరు చేయిస్తే మంత్రి కార్యాలయం ఎదుట తాను నిలబడి సెల్యూట్ చేస్తానని డాక్టర్ చింతలపూడి పేర్కొన్నారు.

# ఆధార్, రేషన్ కార్డులు ఇప్పించండి

### - కటారివారిపాలెంకు చెందిన 20 ఎస్టీ కుటుంబాలు



**వేటపాలెం, జనవరి 5, ప్రభాతవార్త**

సోమవారం నాడు గ్రీవెన్స్‌లో భాగంగా వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామ పంచాయతీలోని కఠారివారిపాలెంకు చెందిన 20 ఎస్టీ కుటుంబాలు మండల తహసీల్దార్ కార్యాలయంకు వచ్చిన రెవెన్యూ డివిజనల్ అధికారి వారికి అర్జీ దాఖలు చేశారు. కటారివారిపాలెం గ్రామంకు దక్షిణం వైపు నివాసం ఉంటున్న ఎస్టీ వర్గానికి చెందిన సుమారు 20 కుటుంబాల వారు డొంక పోరంబోకు స్థలంలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్నామని, సదరు కుటుంబాల వారికి ఆధార్ కార్డులు గాని, రేషన్ కార్డు గాని నివసించుచున్న ఏరియాలో ఎటువంటి కనీస వసతులు గాని లేవని తెలియజేశారు. కావున సదరు విషయం నందు రెవెన్యూ డివిజన్ అధికారి వారు విషయాలను పరిశీలించి సదరు కుటుంబాల వారికి ఆధార్ కార్డులు ఏర్పాటు చేసి రేషన్ కార్డులు ఇప్పించి నివేశన స్థలములు, గృహ నిర్మాణం, మౌలిక వసతులు కల్పించి అర్హులైన వారికి పింఛన్లు ఇప్పించాల్సిందిగా అర్జీ నందు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ వేటపాలెం మండల ఇన్‌చార్జి షేక్ అల్లాఉద్దిన్, చీరాల నియోజకవర్గం బీఎస్పీ ఇన్‌చార్జి చిట్టిమాల సంగీతరావు, సెలి యాకోబు, తేల వీరయ్య, సాల్మన్ రాజు, బాబు జగ్జీవన్‌రావు, కాలనీ పెద్దలు హాజరయ్యారు.

## తిమ్మాపురంలో ఘనంగా కనకదుర్గమ్మకు ఊరేగింపు

### - భక్తిశ్రద్ధలతో పూజలు



**పెద్దదోర్నాల, జనవరి 5, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల మండలం తిమ్మాపురంలో సోమవారం కనకదుర్గమ్మకు ఘనంగా ఊరేగింపు చేసి భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని అలంకరించి గ్రామ ప్రధాన వీధుల్లో వైభవంగా తప్పెట్లు, మేళతాళాలు మోతలతో ఊరేగింపు చేశాఉ. మహిళలు కుంకుమార్చనలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కనకదుర్గమ్మ ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు పూజలు నిర్వహించారు.

# అద్దంకిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి గొట్టిపాటి

### - అభివృద్ధిపై వైసిపి ఇన్‌చార్జి ఆరోపణలు అవాస్తవం - అద్దంకి అభివృద్ధిపై బహిరంగ చర్చకు మేము సిద్దం

### - ఎఎంసి వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు



**అద్దంకి, జనవరి 5, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గాన్ని ఒక పథకం ప్రకారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు పేర్కొన్నారు. జనవరి 1వ తేదిన నూతన సంవత్సర వేడుకల వేదిక నుండి అద్దంకిలో వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌పై విమర్శలు కుప్పించారని దానిపై ధర్మవరపు నాగేశ్వరరావు స్పందించారు. ప్రధానంగా అద్దంకి నియోజకవర్గంలో 2014 నుండి 2019 వరకు, 2024 నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధిపై తెలుగుదేశం నుండి తాము అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్దంగా వున్నామని, అందుకు వైసిపి నుండి మీరు సిద్దమేనా అని ధర్మవరపు నాగేశ్వరరావు అశోక్‌కుమార్‌కు సవాల్ విసిరారు. 2014 నుండి 2019 వరకు జరిగిన టిడిపి పాలనలో శాసనసభ్యులుగా గొట్టిపాటి రవికుమార్ నియోజకవర్గానికి మౌళిక వసతులు, వైద్యఆరోగ్య, రహదారుల అభివృద్ధికి కృషిచేశారని, నాగేశ్వరరావు పేర్కొన్నారు. అద్దంకి వైద్యశాలను 30పడకల ఆసుపత్రిగా అభివృద్ధిచేసి, అన్నీ విభాగాలకు వైద్యులను నియమింపచేసి, ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ఓపి సంఖ్య పెంచిన ఘనత గొట్టిపాటి రవికుమార్‌దేనని ఆయన వివరించారు. త్రాగునీటి వసతి కోసం, అద్దంకి పట్టణంతోపాటు అనేక గ్రామాలకు రక్షిత మంచినీరు అందించేందుకు, 50కోట్లతో తమ్మవరం వద్ద రక్షిత మంచినీటి పథకాన్ని మంజూరు చేయించింది గొట్టిపాటి రవికుమార్ కాదా అని ప్రశ్నించారు ?, దానికి మ్యాచింగ్ గ్రాంట్ మంజూరు చేయకుండా, అభివృద్ధిని అడ్డుకున్నది వైసిపి ప్రభుత్వంఅని ఆయన విమర్శించారు. ప్రతి గ్రామానికి లింకు రోడ్లను అభివృద్ధిచేసింది రవికుమార్ అని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 24గ్రామాలకు రక్షిత మంచినీరు అందించేందుకు 50 కోట్ల నిధులను 100 కోట్లకు పెంచి పనులు ప్రారంభింప చేశారన్నారు. నియోజకవర్గంలో 45గ్రామాలకు మంచినీటి ట్యాంకులను, 80 కోట్లతో గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేశారన్నారు. ప్రభుత్వ వైద్యశాలను అభివృద్ధిచేయడంతో పాటు డయాలసిస్ సెంటర్,ఎయిడ్స్ పేషెంట్లకు రిహేబిలిటేషన్ సెంటర్‌ను మంత్రి మంజూరు చేయించారని, ఆయన వివరించారు. ఈ విధమైన అభివృద్ధితో మంత్రి అద్దంకి నియోజకవర్గాన్ని ముందుకు నడిపిస్తున్నారని, ప్రధానంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, అద్దంకిని ప్రకాశం జిల్లాలో విలీనం లాంటి చారిత్రాత్మకమైన పనులను చేశారని, నాగేశ్వరరావు పేర్కొన్నారు. 2019 నుండి 2024వరకు అద్దంకిలో వైసిపిప్రభుత్వం విధ్వంసమైన,అరాచకమైన,దోపిడి పాలన నడిచిందని, కనీసం ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించేందుకు కిట్లు కూడ అందించలేని దౌర్భాగ్య పాలన నడిచిందన్నారు. గర్భిణీ స్త్రీల పరీక్షల కొరకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడుగా తాను దాతలనుండి నిధులు సేకరించి, కిట్లుఆసుపత్రి వారికి అందించామని ఆయన పేర్కొన్నారు. అయితే ప్రస్తుత వైసిపి ఇన్‌చార్జి అశోక్ కుమార్ అద్దంకికి 100పడకల ఆసుపత్రి అద్దంకికి తీసుకొస్తే నేను మంత్రి ఆఫీసు ఎదురు సెల్యూట్ చేస్తానని ప్రకటన చేయడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శమని పేర్కొన్నారు. జనాభ ప్రాతిపధిక బెడ్స్‌కు సంబంధించిన సంఖ్యను మంజూరు చేస్తారని ఇప్పటికే అద్దంకికి 30బెడ్ల వసతి వుందని, మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి జనాభాను బట్టి50బెడ్ల మంజూరుకు ప్రత్నిస్తున్నారని వెల్లడించారు. 100బెడ్ల మంజూరు కావాలంటే కనీసం లక్ష మంది జనాభ వుండాలని వైద్యఆరోగ్యశాఖ నిబంధనలు వున్నాయని, ఈ విషయానాన్ని అశోక్‌కుమార్ గుర్తించాలని నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇది ఇలా వుండగా వైసిపి పాలనలో జరిగిన అరాచకాలతో అద్దంకి పట్టణం ఓటర్లు గత ఎన్నికలలో తగిన తీర్పు ఇచ్చారని నాగేశ్వరరావు పేర్కొంటూ వైసిపి పాలనలో అభివృద్ధి జరిగిందా ? టిడిపి పాలనలో అభివృద్ధి జరిగిందా ?అనే అంశంపై బహిరంగ చర్చకు మేము సిద్దమని, మీరు సిద్దమేనా అని ఆయన ప్రశ్నించారు. గత టిడిపి ప్రభుత్వం నేటి కూటమి ప్రభుత్వం అభివృద్ధి అందుకు రవికుమార్ చేస్తున్న కృషి పట్ల కూడ మేము చర్చకు సిద్దమని నాగేశ్వరరావు పేర్కొన్నారు.

